క్లుప్తంగా

హోరాహోరీగా కుస్తీపోటీలు



కుస్తీపోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

నారాయణఖేడ్: ఉగాది సందర్భంగా నారాయణఖేడ్ జంట గ్రామం మంగల్‌పేట్‌లోని మత్తడి పోచమ్మ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని కుస్తీపోటీలు హోరాహోరీగా కొనసాగాయి. ఉత్కంఠ భరితగా కొనసాగిన కుస్తీ పోటీలను వీక్షించేందుకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

బీబీపేటలో కుస్తీపోటీలు

కల్హేర్(నారాయణఖేడ్): ఉగాది ఉత్సవాల నేపథ్యంలో మండలంలోని బీబీపేటలో మంగళవారం కుస్తీపోటీలు నిర్వహించారు. మహారాష్ట్ర, తదితర ప్రాంతాలకు చెందిన మల్లయోధులు తరలివచ్చారు. సర్పంచ్ ఎం.రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీపోటీల విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. చివరి కుస్తీ విజేతకు 5 తులాల వెండి కడెం బహూకరించారు. కార్యక్రమంలో మాజీ ఆత్మచైర్మన్ గుండు నరేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సాయిలు, సంతోష్‌రెడ్డి, హన్మండ్లు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్‌కు సంఘీభావ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దళిత, క్రైస్తవ సంఘాలు

నారాయణఖేడ్: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సంఘీభావంగా మంగళవారం యునైటెడ్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మెథడిస్ట్ చర్చి నుంచి రాజీవ్‌చౌక్ వరకు ర్యాలీ తీశారు. ఫాస్టర్ ప్రవీణ్ మృతిపై విచారణ జరిపించి న్యాయం చేయాలని.. క్రైస్తవ లోకానికి రక్షణ రాజ్యాంగబద్ధంగా కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారి సంజీవరావు, ఫాస్టర్లు జాషువా, బాబురావు, ఐజాక్, జిల్లా అధికారి జయరాజ్, అమృత్, మనోహర్, సామెల్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్: మండలంలోని హన్మంత్‌రావుపేట వేంకటేశ్వరస్వామి ఉత్సవాలకు మంగల్‌పేట్ మత్తడి పోచమ్మ, దుర్గామాత జాతరలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆయా ఆలయాల వద్ద మర్యాదలతో స్వాగతం పలికారు. నాగల్‌గిద్ద మండలం మావినెళ్లి గ్రామంలో చెన్నబసవేశ్వర స్వామి ఆలయ ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, హన్మంత్‌రావుపేట్ వేంకటేశ్వర స్వామి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న పరమేశ్వర్

నారాయణఖేడ్: సీఎం సహాయనిధి నుంచి మంజూరయిన చెక్కును మండల పార్టీ అధ్యక్షుడు పరమేశ్వర్ బాధితురాలు శారదకు అందజేశారు. శారద అనారోగ్యానికి గురి కావడంతో వైద్యం కోసం ఆర్థిక సహాయం ఇప్పించాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని కోరడంతో సీఎంఆర్ఎఫ్ నుంచి ఆయన రూ.60 వేలు మంజూరు చేయించారని తెలిపారు. ఈ మేరకు పరమేశ్వర్ చెక్కును అందించారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని బాన్సువాడలో మంగళవారం బారడి పోచమ్మతల్లికి బండ్లు బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అభిషేకం, అలంకరణ, మహా హారతి నిర్వహించారు. పిండివంటలతో నైవేద్యం సమర్పించారు. గ్రామం నుంచి డప్పువాయిద్యాలతో పురుషులు, మహిళలు పెద్ద ఎత్తున బయలుదేరి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం తలపై నిండు కలశాలు పెట్టుకొని జ్యోతులు వెలిగించి ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూపు

- చేతికి వచ్చిన జొన్నపంట
- మార్కెట్‌లో తగ్గిన డిమాండ్
- ఆందోళనలో జొన్న రైతులు



కోతకు వచ్చిన జొన్న పంట

జహీరాబాద్ టౌన్: జిల్లాలో రైతులు సాగు చేసిన జొన్నపంట చేతికొచ్చింది. పంట ఆశాజనకంగా ఉండటంతో మంచి దిగుబడులు వస్తున్నాయి. మార్కెట్‌లో గిట్టుబాటు ధరలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలపై ఆశపెట్టుకొన్నారు. కానీ ఇప్పటివరకు జిల్లాలో ఎక్కడ కూడా కేంద్రాలను ప్రారంభించలేదు. శనగ, కంది, సోయాబిన్ పంటల మాదిరి జొన్న పంటను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

జొన్నకు మంచి డిమాండ్..

జొన్నపంటను ఆహారపు అవసరాలకు ఎక్కువగా వినియోగిస్తున్నారు. మార్కెట్‌లో మంచి డిమాండ్ కూడా ఉంది. జిల్లాలోని జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గంలో యాసంగిలో జొన్న అధిక విస్తీర్ణంలో సాగువుతుంది. రాష్ట్ర సరిహద్దు కర్నాటక, మహారాష్ట్రలో కూడా ఈ పంటను ఎక్కువ విస్తీర్ణంలో అక్కడి రైతులు పండిస్తుంటారు. ప్రతి సంవత్సరం జొన్న పంట విస్తీర్ణం పెరుగుతూనే ఉంది. పోయిన ఏడాది సుమారు 40 వేల ఎకరాల్లో సాగుచేయగా ప్రస్తుతం 60 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. 75 శాతం పంట కోతలు ప్రారంభమయ్యాయి. మార్కెట్‌కు అమ్మడానికి తీసుకొస్తున్న రైతులు ధర చూసి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రూ. 3,371 మద్దతు ధర ప్రకటించింది. మార్కెట్‌లో వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మార్క్‌ఫెడ్ అధికారులు స్పందించి వెంటనే జిల్లాలో జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, అప్పటివరకు వ్యాపారులకు విక్రయించరాదని మార్క్‌ఫెడ్ అధికారులు పేర్కొన్నారు.

పురాతన పద్ధతులతో ఆలయ నిర్మాణం భేష్

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు టౌన్: పురాతన పద్ధతులతో ఆలయాల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డి నియోజకవర్గ పరిధి ఫసల్వాది గ్రామ శివారులోని జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ చక్ర ఆకార దేవాలయం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు మహేశ్వర సిద్ధాంతి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే దేవాలయాన్ని సందర్శించారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో పురాతన పద్ధతులతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టడం సంతోషమన్నారు. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిత్యం అందుబాటులో ఉంటా..



వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన వినతులను మంగళవారం ఆయన స్వీకరించారు. ప్రజల సమస్యలు విని పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారం ఉన్న లేకున్నా సంగారెడ్డి అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



సదాశివపేట రూరల్: ఇశ్రితాబాద్ లో సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న నిర్మలారెడ్డి



పటాన్‌చెరు టౌన్: సన్నబియ్యం పంపిణీలో పాండురంగారెడ్డి తదితరులు

టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇశ్రితాబాద్, ఆరూర్ గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ **సద్వినియోగం చేసుకోండి**

పటాన్‌చెరు టౌన్: రేషన్ షాపుల ద్వారా పేదలకు అందించే సన్నబియ్యం సద్వినియోగించుకోవాలని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం రేషన్ షాప్‌లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ, వందనపురి కాలనీ రేషన్‌షాపుల్లో సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు.

◆ **సన్నబియ్యం పంపిణీతో లబ్ధి**

హత్నూర(సంగారెడ్డి): ప్రభుత్వం రేషన్ దుకాణాల్లో పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పర్వీన్ షేక్ అన్నారు. హత్నూర మండల కేంద్రంలో సన్నబియ్యాన్ని పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రారంభించారు.

◆ **జహీరాబాద్‌లో..**

జహీరాబాద్ టౌన్: సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి పట్టణంలోని మూసానగర్‌కాలనీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.

◆ **మునిపల్లిలో..**

మునిపల్లి(అందోల్): మండల కేంద్రం మునిపల్లిలో రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

కేంద్రం సహకారంతోనే సన్నబియ్యం



కావలి ఐలేష్

జిన్నారం (పటాన్‌చెరు): కేంద్ర ప్రభుత్వ సహకారంతో సన్నబియ్యం పథకాన్ని అందస్తున్నట్లు గుమ్మడిదల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కావలి ఐలేష్ అన్నారు. కేంద్ర సహకారంతో ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకోవడం గమనించాలని ప్రజలకు సూచించారు. ఇప్పటివరకు ఇస్తున్న దొడ్డుబియ్యాన్ని ప్రజలు తినకుండా దళారులకు అమ్ముకునే వారు. సామాన్య ప్రజలు సన్నబియ్యం తినాలనే మంచి ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అర్హులకు పథకం వర్తింప చేసిందన్నారు. సన్నబియ్యం పథకానికి ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోలు ముద్రించాలని డిమాండ్ చేశారు.

అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు



అక్రమ మట్టి తరలిస్తున్న టిప్పర్

జిన్నారం (పటాన్‌చెరు): మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1 హెచ్ఎండీఏ భూముల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని హెచ్ఎండీఏ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ నాగలక్ష్మి మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను అడ్డుకొని పోలీస్‌స్టేషన్ తరలించారు. మట్టి వ్యాపారులు రెచ్చిపోతున్నారని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల నుంచి మట్టి తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ రమేష్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో ఉపసర్పంచ్ శ్యామ్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం కొల్లూరు ఎస్ఐ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామ్‌రావు తన తండ్రి సాంబయ్య, సోదరుడు దేశ్‌పాండే జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షదాయకమన్నారు. యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ వేణు, కానిస్టేబుళ్లు శ్రీకాంత్, సుభాష్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రాములు, సాలయ్య, శంకర్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఆలయ పెయింటింగ్‌కు విరాళాలు



విరాళం అందజేస్తున్న హర్షవర్ధన్, విజయ దంపతులు

నారాయణఖేడ్: మనూరు మండలంలోని సుప్రసిద్ధ బోరంచ నల్లపోచమ్మ తల్లి ఆలయానికి పెయింటింగ్ కోసం మంగళవారం పలువురు దాతలు విరాళాలు అందజేశారు.హైదరాబాద్ ఈసీఎల్ బ్యాంకు మేనేజరు హర్షవర్ధన్, విజయ దంపతులు రూ.42వేల విరాళాన్ని ఆలయ సిబ్బంది శేఖర్‌కు అందజేశారు. మోహిదీపట్నంకు చెందిన నరేష్ రూ.10వేలు, మాయికోడ్ గ్రామానికి చెందిన జి.మల్లేష్ రూ.5వేలు విరాళం అందజేశారు. దాతలు ఆలయం పెయింటింగ్ కోసం విరాళాలు ఇవ్వవచ్చని ఆలయ సిబ్బంది శేఖర్ కోరారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ కథనం ప్రకారం.. సోమవారం నిర్వహించిన తనిఖీల్లో 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని మంగళవారం కోర్టులో హాజరుపర్చగా నలుగురికి ఒక్కొక్కరికి రూ. 2 వేల చొప్పున, ఎనిమిది మందికి రూ .1500 చొప్పున, మరో ఇద్దరికి రూ. వెయ్యి చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

గోశాల ప్రారంభం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని తంగడపల్లి శివారులోని కోటి లింగబిల్వేశ్వర ఆశ్రమ ఆలయంలో నూతనంగా నిర్మించిన గోశాల, యాత్రికుల భవనం, ఆలయ ముఖద్వారాన్ని మంగళవారం ఆశ్రమ పీఠాధిపతి శివయోగి శివాచార్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి శివయోగి శివాచార్య మహాస్వామి జన్మదిన వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

జిన్నారం (పటాన్‌చెరు): డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్న ఎస్ఐ నాగలక్ష్మిని గాయపరచడమే కాకుండా ఆగిఉన్న కారును ఢీకొట్టి తప్పించుకున్న వ్యక్తిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ ఉసికె బాయికి చెందిన నర్సింగ్ రావుగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

జహీరాబాద్ టౌన్: కోహీర్ పట్టణంలో ఆస్పత్రిలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్ఐ.సతీష్ తెలిపారు. ఎక్కలదేవి కుంటకు చెందిన అంతారం నర్సింలు కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. చికిత్స చేసుకున్న నయం కాకపోవడంతో జీవితం విరక్త చెంది మార్చి 30న ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఉస్మానియాకు తరలించారు. చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందాడని, భార్య తుల్జమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఎన్నిక



ఎన్నికయిన సభ్యులు

సంగారెడ్డి : బాస్కెట్ బాల్ అసోసియేషన్ సంగారెడ్డి కమిటీ మంగళవారం ఎన్నికయింది. గచ్చిబౌలిలో జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా శ్రీధర్ రెడ్డి, జనరల్‌సెక్రటరీగా పత్యేశ్వర్, సంగారెడ్డికి చెందిన ఎస్ చంద్రశేఖర్ ట్రెజరర్ గా గెలుపొందారు.

వేతనం అందజేత

జిన్నారం (పటాన్‌చెరు): జీతం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ఓ డ్రైవర్‌కు బీఆర్టీయూ రాష్ట్ర నాయకులు రవిసింగ్ అండగా నిలిచారు. బొల్లారం పారిశ్రామికవాడలో ఓ పరిశ్రమలో రాజు యాదవ్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. అకారణంగా యాజమాన్యం రాజు యాదవ్ పని నుంచి తీసివేసి వేతనం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. బీఆర్టీయూ నాయకుడిని ఆశ్రయించడంతో యాజమాన్యంతో చర్చించి వేతనాన్ని అందించేలా రవి సింగ్ కృషి చేశారు. డ్రైవర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయండి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సంగారెడ్డి జోన్: జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య, కుమారుడు క్రాంతి, సోదరుడు బాలయ్యపై హత్యాయత్నం చేసిన వెంకట మురళీకృష్ణను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్‌కుమార్‌ను కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ స్పందిస్తూ వెంటనే సంగారెడ్డి జిల్లా ఎస్పీతో మాట్లాడారు. పీఓపీ యాక్ట్ ఎందుకు పెట్టలేదని తక్షణమే పీఓపీ యాక్ట్ పెట్టి వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో బాధితులు పల్లె సంజీయ్య, తెలంగాణ అంబేడ్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు వీరిశెట్టి, ఇబ్రహీం, దాసరి రవీందర్ పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల వేలం ఆపండి



ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నారాయణఖేడ్: సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూముల వేలంపాట నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్, డీవైఎఫ్ఐల ఆధ్వర్యంలో ఖేడ్‌లో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. డీవైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మహిపాల్, కేవీపీఎస్ నాయకులు గణపతి మాట్లాడుతూ.. వందల బుల్డోజర్లు పెట్టి అర్ధరాత్రి చెట్లను తొలగిస్తున్న తరుణంలో జంతువులు అరవడంతో విద్యార్థులు, సంఘాల నాయకులు బుల్డోజర్లను అడ్డుకున్నారని అన్నారు. విద్యార్థినులను అక్రమంగా అరెస్టులు చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, రఘు, ప్రవీణ్ పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల జోలికి వెళ్లొద్దు

జహీరాబాద్ టౌన్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిధిలోని 400 ఎకరాల భూమి జోలికి వస్తే ఊరుకోబోమని బీఆర్ఎస్వీ నియోజకవర్గం ఇన్‌చార్జి రాకేష్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆ భూములు హెచ్‌సీయూదేనని, రాష్ట్ర ప్రభుత్వం ఈ భూములను అమ్ముకోవాలని చూస్తుందన్నారు. యూనివర్శిటీ భూములను కుటుంబ సభ్యులకు అప్పగించాలని సీఎం చూస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు ఫయాజ్, పరుశురాం, మారుతి యాదవ్, రఘుతేజ, అవేశ్, ఓంకార్, ఇక్బాల్ పాల్గొన్నారు.

ప్రసాదం పంపిణీ



ప్రసాదం పంపిణీ చేస్తున్న మేనేజర్ తదితరులు

సంగారెడ్డి : భారతి సిమెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రసాదం పంపిణీ చేశారు. చౌటుక్కూర్ మండల కేంద్రంలో కాశీ విశ్వేశ్వర ఆలయంలో ఉగాది సందర్భంగా జాతర మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో తమ వంతుగా భారతీ సిమెంట్ యాజమాన్యం భక్తులకు, ప్రజలకు ప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో భారతి సిమెంట్ టెక్నికల్ మేనేజర్ సునీల్, సీనియర్ ఆఫీసర్ శ్రీకాంత్, షిర్డి సాయిబాబా ట్రేడర్స్ డీలర్ నర్సింలు, గోవర్ధన్ ఉన్నారు.

జాతరకు జోగినాథుడు ముస్తాబు



జోగినాథ ఆలయం



ఆలయంలోని జోడు లింగాలు

- నేటి నుంచి జోగినాథ రథోత్సవాలు
- 7న రథోత్సవం, 11న లంకాదహనం
- రాష్ట్రంలోనే అతిపెద్ద లోహ రథంగా గుర్తింపు

జోగిపేట(అందోల్): రాష్ట్రంలోనే అతిపెద్ద లోహరథంగా పేరున్న జోగిపేటలోని జోగినాథుడి రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం నుంచి 12 వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం ఉగాది పండుగ అనంతరం స్వామి వారి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఆలయాన్ని విద్యుత్ వెలుగులతో అలంకరించారు.

చారిత్రాత్మక దేవాలయం

వందల ఏళ్ల క్రితం ఒక జోగిగుట్టపై తపస్సు చేస్తుండగా, గుహలో జోడు లింగాలు బయటపడడంతో దేవాలయంగా అభివృద్ధి చేసారని పెద్దలు చెబుతుంటారు. అందోల్ గ్రామానికి చెందిన రైతు దేవాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నది చరిత్ర చెబుతుంది. జోగినాథుడి గుట్టపై వెలువడంతో శ్రీజోగినాథ ఆలయంగా నామకరణంతో పాటు గ్రామానికి కూడా జోగిపేటగా పేరు పెట్టినట్లుగా ఆలయ పూజారులు చెబుతున్నారు.

50 అడుగుల ఎత్తులో లోహరథం

50 అడుగుల ఎత్తులో ఉన్న జోగినాథ రథం రాష్ట్రంలోనే అతిపెద్ద రథంగా గుర్తింపు ఉంది. 5 అంతస్తులుగా కలి ఉన్న ఈ రథంలో దేవతామూర్తులు నందీశ్వరుడు, గణపతి, దుర్గమాత శివలింగం, జోగిపేట జోగినాధస్వామి నిద్దర దివ్య సుందరి మణులు పంచలోహ విగ్రహాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని గౌని చౌరస్తా నుంచి జోగినాథ ఆలయం వరకు తాళ్లు, ట్రాక్టర్ల సహాయంతో జోగినాథ ఆలయం వరకు తీసుకువస్తారు. వేలాది మంది భక్తుల మధ్యన రథోత్సవాన్ని నిర్వహిస్తారు.

వైభవంగా జాతరను నిర్వహిస్తాం



చాలా ఏళ్ల నుంచి జోగినాథుడి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తాం. ఉత్సవాలకు భక్తులు ప్రతి ఏటా వందలాది మంది వస్తుంటారు. వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు, పురప్రముఖుల సహకారంతో ప్రతిఏటా ఘనంగా నిర్వహించగలుగుతున్నాం. పది రోజుల పాటు వివిధ కార్యక్రమాలు జరుగుతాయి.

– ఆలయ పూజారి మరుపల్లి భద్రయ్యస్వామి